పనుల్లో నాణ్యత లోపం

- మాణిక్‌భండార్‌– అమ్రాద్‌ మధ్య కల్వర్టుల నిర్మాణం
- నత్తనడకన సాగుతున్న పనులు

మాక్లూర్‌: మండలంలోని మాణిక్‌భండార్‌ నుండి అమ్రాద్‌ వరకు కొనసాగుతున్న ఆర్‌అండ్‌బీ బీటీ రోడ్డుపై కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణం పనులు నాసిరకంగా, నాణ్యత లోపంతో కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు నెలల క్రితం ప్రారంభించిన కల్వర్టుల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతూ ఇప్పటికీ ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా సంబంధిత కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, పనులపై పర్యవేక్షణ చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

వారంరోజులకు కృంగిన రోడ్డు..

మాణిక్‌భండార్‌ కమాన్‌కు పర్లాంగు దూరంలో నిర్మించిన కల్వర్టు వారంరోజులకే రోడ్డు మధ్యలో కృంగి కూలిపోయింది. దీంతో నెల రోజులపాటు రాకపోకలకు ఇంబ్బది ఏర్పడింది. స్థానిక ప్రజలు ఆగ్రహించడంతో సంబంధిత ఏఈ అడ్డకూలిని తెచ్చి కృంగిపోయిన కల్వర్టుపై కేవలం ఓ అట్టముక్క కప్పిపై నుంచి సిమెంట్‌ వేశాడని స్థానికులు అంటున్నారు. అమ్రాద్‌ వరకు నిర్మిస్తున్న అన్ని కల్వర్టుల పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని కోరుతున్నారు.



కూలిపోయిన కల్వర్టుకు చేపట్టిన తాత్కాలిక మరమ్మతులు

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



మాణిక్‌భండార్‌ నుంచి అమ్రాద్‌ వరకు ఆర్‌అండ్‌బీ బీటీ రోడ్డుపై కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణం పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయి. కట్టిన వారం రోజులకే కల్వర్టు కూలిపోయింది. నాసిరకం పనులకు చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. – శివరాజ్‌, స్థానికుడు

వర్షాలకు కూలిపోయింది..

మాణిక్‌భండార్‌ నుంచి అమ్రాద్‌ వరకు 4కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డుకు రూ. 5కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ముందుగా రోడ్డు పొడువునా ఉన్న కల్వర్టులను నిర్మించి, బీటీ రోడ్డు మరమ్మతులు చేయాల్సి ఉంది. నిర్మించిన కొన్ని కల్వర్టుల్లో రెండు కల్వర్టులు వర్షాలకు కూలిపోయాయి. వెంటనే మరమ్మతులు చేయించాం. – గులాబ్‌సింగ్‌, ఆర్‌అండ్‌బీ ఏఈ, మాక్లూర్‌

క్లుప్తంగా

కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వే



డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): మండలంలో గురువారం వైద్యారోగ్య శాఖ అధికారులు కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వే నిర్వహించారు. మండల పరిధిలోని దత్తాపూర్‌, నికాల్‌పూర్‌, మారంపల్లి సబ్‌ సెంటర్లలోని గ్రామాల్లో ఏఎన్‌ఎంలు ఇంటింటికీ తిరిగి ఈ సర్వేను చేపడుతున్నారు. ఇంట్లోని కుటుంబ సభ్యులను పరీక్షించి ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలుంటే వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఈ నెలాఖరు వరకు సర్వే కొనసాగుతుందని సూపర్‌వైజర్‌ సురేందర్‌ తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన



డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): ఈవీఎం ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే పద్ధతిపై గురువారం డొంకేశ్వర్‌ గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించారు. కంట్రోల్‌ యూనిట్‌, వీవీ ప్యాట్‌ల పనితీరుపై ప్రజలకు అధికారులకు వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సర్పంచ్‌ చాయచందు ఈవీఎం ఓటింగ్‌ను పరిశీలించారు.

కలుపు మొక్కల నివారణపై..



రుద్రూర్‌: పోతంగల్‌ మండలం హెగ్డోలి గ్రామంలో గురువారం వయ్యారి భామ(పార్థినియం) కలుపు మొక్కల నివారణపై రుద్రూర్‌ కృషి విజ్ఞాన కేంద్రం, సిరిసిల్లా వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వయ్యారి భామ కలుపు మొక్కల వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యల గూర్చి రైతులకు వివరించారు. అలాగే కంపోస్ట్‌ తయారి విధానం గురించి తెలియజేశారు. ఎంపీటీసీ ఉమా రాంబాబు, రైతుబంధు కోఆర్డినేటర్‌ అర్జున్‌రావ్‌ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆర్మూర్‌టౌన్‌: మున్సిపల్‌ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రూ. 26వేల వేతనం ఇవ్వాలని ఆర్మూర్‌ మున్సిపల్‌ కార్మికుల అధ్యక్షుడు బాపురావ్‌ అన్నారు. పట్టణంలోని మున్సిపల్‌ కార్యాలయం సమీపంలో మున్సిపల్‌ కార్మికులు చేపడుతున్న ధర్నా గురువారం రెండవ రోజు కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్‌ ఔట్‌సోర్సింగ్‌, కాంట్రాక్ట్‌ కార్మికులను పర్మినెంట్‌ చేయాలన్నారు. కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్‌: పట్టణంలోని ఎన్డీఎస్‌ఎల్‌ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 13వ రోజు కొనసాగాయి. దీక్షలో కార్మికులు రఘునాథ్‌, షేక్‌ మోహినోద్దీన్‌లు కూర్చున్నారు. శివసేన పార్టీ పట్టణ ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్‌ చేశారు.

బందల్ల రోడ్డు సర్వే ప్రారంభం



రెంజల్‌(బోధన్‌): రెంజల్‌ నుంచి దూపల్లి గ్రామం వరకు గల బందల్ల రోడ్డు సర్వే పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మొరం పనులు చురుగ్గా సాగుతుండగా గురువారం సర్వే అధికారులు వచ్చి రోడ్డు కొలతలను సేకరించారు. త్వరలో భూమిపూజకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులను వేగవంతం చేశారని సర్పంచ్‌ మర్ల రమేశ్‌కుమార్‌ తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్‌ వివరించారు.

రాహుల్‌ను విమర్శించే స్థాయి కవితకు లేదు



ఆర్మూర్‌ పట్టణంలో మాట్లాడుతున్న కాంగ్రెస్‌ నాయకులు కోలవెంకటేష్‌

ఆర్మూర్‌టౌన్‌: కాంగ్రెస్‌ నేత రాహుల్‌ గాంధీని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్‌ అన్నారు. పట్టణంలో గురువారం కాంగ్రెస్‌ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధన్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, రాహుల్‌ గాంధీపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. నాయకులు మీర్‌ మాజీద్‌, జిమ్మిరవి, అబ్దుల్‌ ఫాయిమ్‌, బట్టుశంకర్‌, హబీబ్‌, బాలకిషన్‌ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణంలో గురువారం కాంగ్రెస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినొద్దీన్‌ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. నాయకులు తలారి నవీన్‌, మైనార్టీ జిల్లా వైస్‌ ప్రిసిడెంట్‌ బడు, తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేయడం తగదు



బోధన్‌లో మాట్లాడుతున్న బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు

బోధన్‌: బీఆర్‌ఎస్‌ బూత్‌ కమిటీ సభ్యుల సభలో ఎమ్మెల్యే షకీల్‌ తనపై,పార్టీ నాయకుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మేడపాటి ప్రకాష్‌రెడ్డి కార్యాలయంలో గురువారం ఆయన నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్‌లో ధర్మం, షకీల్‌ అధర్మ పాలనకు మధ్య పోటీ ఉండబోతోందన్నారు. ఎమ్మెల్సీ కవిత సీనియారిటీ, సిన్సియారిటీ మధ్య పోటీ ఉంటుందని చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో షకీల్‌కు ఓటమి ఖాయమని తెలిపారు. నాయకులు సుధాకర్‌చారి, బాల్‌రాజ్‌, మేక సంతోష్‌, కరణ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల అరెస్టులు సరికావు





నందిపేటలో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు.. నవీపేటలో..

నందిపేట్‌/నవీపేట/కమ్మర్‌పల్లి: హైదరాబాద్‌లోని ఎస్పీడీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అరెస్టులు చేయడం సరికాదని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలకు నిరసనగా గురువారం పలు మండలాల్లో సంఘం ఆధ్వర్యంలో మూతికి వస్త్రా లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ మండలా నాయకులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌కు ఘనస్వాగతం



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

పెర్కిట్‌(ఆర్మూర్‌)/బాల్కొండ: ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిధిలోని పెర్కిట్‌ జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు గురువారం హుజూరాబాద్‌ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికారు. నిర్మల్‌ జిల్లాలో ఓ కార్యక్రమానికి రాజేందర్‌ వెళుతుండగా, మార్గమధ్యలో పెర్కిట్‌ బైపాస్‌పై ఆగారు. కాగ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అలాగే బాల్కొండలోని హైవేపై స్థానిక బీజేపీ నాయకులు సైతం ఈటలకు ఘన స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యాదర్శి జీవీ నర్సింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ కంచెట్టి గంగాధర్‌, కిసాన్‌మోర్చా జిల్లా నూతుల శ్రీనివాస్‌రెడ్డి, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యమాద్రిభాస్కర్‌, పాలేపు రాజు మందుల బాలు, శ్రీనివాస్‌, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నిధులు మంజూరు

కమ్మర్‌పల్లి: మండలంలోని వివిధ కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి గురువారం ఆయా సంఘాల ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్‌, సర్పంచ్‌ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ



డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): డొంకేశ్వర్‌ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాగి జావా తాగడానికి బ్రదర్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో గురువారం స్టీల్‌ గ్లాసులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు యూత్‌ సభ్యులను అభినందించారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆర్మూర్‌ మండలంలోని చేపూర్‌ దత్తసాయి ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రక్తదాన శిబిరం



మాక్లూర్‌: మండలంలోని వీఆర్‌ఈసీ కళాశాల ప్రాంగణంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

క్రీడాసామగ్రి పంపిణీ



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని సాంఘీక సంక్షేమ పాఠశాలక్రీడమైదానంలో గురువారం (మేజర్‌ లీగ్‌ బేస్‌బాల్‌) ఎంఎల్‌బీ బాల్‌ కప్‌లో అండర్‌–10 క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన క్రీడకారులు సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో జిల్లా జట్టు విజయం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం క్రీడాకరులకు బెస్‌బాల్స్‌ను అందజేశారు. ప్రిన్సిపాల్‌ దుర్గారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి మల్లేష్‌గౌడ్‌, గంగామోహన్‌ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

రుద్రూర్‌: కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఎం నాయకులు నన్నేసాబ్‌, మేకల మల్లేష్‌ గురువారం ప్రధాని మోదీకి ఉత్తరం రాసి, మోస్రాలో పోస్ట్‌ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖలో కోరారు.

మధుశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



వేల్పూర్‌: రాష్ట్ర వైద్య ఆరోగ్య సంస్థ, కుటుంబ సంక్షేమ కమిషన్‌ ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్‌ మధుశేఖర్‌కు గురువారం వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పిరమిడ్‌ నిర్మాణానికి భూమి పూజ

బాల్కొండ: ముప్కాల్‌ మండలం నాగంపేట్‌లో పిరమిడ్‌ నిర్మిణానికి గురువారం భూమి పూజ చేశారు. మమత శ్రీనివాస్‌, శివకాంత్‌, సాయికృష్ణరెడ్డి, గంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

26న కోటగిరికి రాష్ట్ర హోంమంత్రి రాక

రుద్రూర్‌: కోటగిరికి ఈనెల 26న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌ ఆలీ రానున్నట్లు కోటగిరి ఉమ్మడి మండల మైనారిటీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కోటగిరిలో ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రుద్రూర్‌: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌ రెడ్డి ఎస్టీ వర్గీకరణపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బంజరా నాయకులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు వర్నిలో గురువారం వారు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు బానోత్‌ సరిచంద్‌, ప్రశాంత్‌, రమేష్‌, దేవిసింగ్‌, దూప్‌సింగ్‌, పవన్‌నాయక్‌ పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్‌ కాపీల అందజేత

వేల్పూర్‌: మండలకేంద్రంలోని మంత్రి క్యాంప్‌ కార్యాలయంలో గురువారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి అభివృద్ధి పనుల నిధుల ప్రొసీడింగ్‌ కాపీలను స్థానిక ప్రజాప్రతినిధులకు, ఆయా సంఘాల నా యకులకు అందజేశారు. నియోజవర్గంలోని వివిధ గ్రామాల్లో కుల సంఘాల భవనాల కోసం, ఇతర అభివృద్ధి పనులకోసం సుమారు రూ.88 లక్షల నిధులు మంజూరు చేయగా, మంత్రి సంబంధిత చెక్కులను సంఘాల ప్రతినిధులకు అందజేశారు.

హామీలను వెంటనే నెరవేర్చాలి





డొంకేశ్వర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు.. ఆలూర్‌ మండల కేంద్రంలో..



రుద్రూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

డొంకేశ్వర్‌/పెర్కిట్‌/మాక్లూర్‌/ఆర్మూర్‌టౌన్‌/వేల్పూర్‌/కమ్మర్‌పల్లి/మోర్తాడ్‌/బాల్కొండ/ నవీపేట/రెంజల్‌/బోధన్‌/మోస్రా/రుద్రూర్‌: బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, వెంటనే వాటిని నెరవేర్చాలని బీజేపీ నాయకులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్మూర్‌లో డబుల్‌ ఇళ్లను బీజేపీ నాయకులు పరిశీలించారు. పలు మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు తహసీల్దార్‌ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్‌ బెడ్‌ రూం ఇళ్లు కట్టివ్వకుండా మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కేసీఆర్‌ పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త పథకాలతో ప్రజల్ని ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాలూర మండల కేంద్రంలో..



నవీపేట మండల కేంద్రంలో..



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో..



వేల్పూర్‌ మండల కేంద్రంలో..



ముప్కాల్‌ మండల కేంద్రంలో..



ఆర్మూర్‌ పట్టణంలో..

రెంజల్‌ ఎంపీపీ, వైస్‌ ఎంపీపీపై అవిశ్వాస పరీక్ష కోసం వినతి

బోధన్‌: రెంజల్‌ ఎంపీపీ లోలపు రజనీ, వైస్‌ ఎంపీపీ క్యాతం యోగేష్‌పై బీఆర్‌ఎస్‌కు చెందిన ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. ఈమేరకు గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వారు ఆర్డీవో రాజాగౌడ్‌ను కలిశారు. విశ్వాస పరీక్ష కోసం ప్రత్యేక సమావేశం ఏ ర్పాటు చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. పంచాయత్‌రాజ్‌ చట్టం ప్రకారం ముందు కెళ్తామని, పూర్తి వివరాల సేకరించినంతరం ఎంపీటీసీ సభ్యులందరికీ నోటీసులు ఇచ్చి సమావేశం ఏర్పాటు చేస్తామని ఆర్డీవో రాజాగౌడ్‌ తెలిపారు.



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నియామకం..

- నందిపేట మండల కాంగ్రెస్‌ మైనార్టీ అధ్యక్షుడిగా యూసుఫ్‌..



నందిపేట్‌ (ఆర్మూర్‌): నందిపేట్‌కు చెందిన మహ్మద్‌ యూసుఫ్‌ మండల మైనారిటీ కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు మంద మహిపాల్‌ ఆయనకు గురువారం నియామకపత్రాన్ని అందజేశారు.

బాల్కొండలో..



బాల్కొండ: కాంగ్రెస్‌ పార్టీ మైనార్టీ విభాగం ముప్కాల్‌ మండల అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన అబ్రబ్‌ను నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు.

- బీఆర్‌ఎస్‌ బూత్‌ కమిటీ..



మాక్లూర్‌: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్‌ బూత్‌ కమిటీ సభ్యులను నియమించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు వారికి నియామక పత్రాలు అందజేవారు. ఇన్‌చార్జిలు బూరోళ్ల అశోక్‌, చింత మల్లారెడ్డి, అశోక్‌రావు, జీబీ గోవర్ధన్‌, శ్యామ్‌రావు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



బోధన్‌: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌ కుమార్‌ డిమాండ్‌ చేశారు. పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల లు, సంక్షేమ హాస్టల్స్‌లో కనీస సౌకర్యాలు లేక వి ద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. రేషనలైజ్‌ పేరుతో ప్రభుత్వ బడులను మూసివేసే చర్యలను ప్రభు త్వం విరమించుకోవాలన్నారు. నాయకులు బాల్‌ రాజ్‌, రాజేష్‌, సాయికుమార్‌, నాగరాజ్‌, ఈశ్వర్‌, జవహార్‌ పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌(ఆర్మూర్‌)

స్క్రీన్‌-1 – బ్లూ బెటిల్‌-10.10 7.20; పిజ్జా-3 ది మమ్మీ (తెలుగు) -1.00; భోళా శంకర్‌ -4.00; గదర్‌-2 (హిందీ) -10.10

స్క్రీన్‌-2 – జైలర్‌ (తెలుగు) -11.45, 3.10, 10.00

స్క్రీన్‌-3 – డీడీ రిటర్న్స్‌ (తెలుగు) -11.50; గదర్‌-2 (హిందీ) -2.35; జిలేబి (తెలుగు) - 6.10; యోగి (తెలుగు) - 9.10

స్క్రీన్‌-4 – గాంధీ (తెలుగు) - 10.00; రఘువరన్‌ బీటెక్‌ - 1.20; ప్రేమ్‌ కుమార్‌ (తెలుగు) -4.10; మిస్టర్‌ (తెలుగు) - 7.20; డీడీ రిటర్న్స్‌ (తెలుగు) -10.20